విన్నకోట సుశీలాదేవి

# లంచం

**ఆ ఆఫీసులోకి అడుగుపెట్టడం రంగనాథానికి అది నాల్గోసారి. పని పెద్ద కాకపోయినా చిన్న అభిప్రాయభేదంవల్ల తిరుగుడు ఎక్కువయింది.**

**అ**నుకోకుండా పేరయ్యగారు తన కూతుు మీనాక్షికొక మంచి సంబంధం తెచ్చారు. కుర్రా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగం. చేరి నాలుగేళ్లు అవుత మంచి జీతం. చక్కని ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. అక్కడ వారి పెద్దకొడుకు వ్యవసాం చేస్తున్నాడు. ఏ బాదరబందీలేని జీవితం పెళ్లి కొడుకుది.

"మీ అమ్మాయి ఫోటో చూపించాను. నచ్చిందన్నాడు. ఇక పెళ్లిచూపులకు రావడం...ముహూర్తాలు పెట్టుకోవడమే" పేరయ్య మాటలు వింటుంటే ఇంట్లో అందరూ పెళ్లి కుదిరి భావించి సంతోషించారు.

"ఏవండీ! ముహూర్తాలు త్వరలో పెట్టించండి! మంచి సంబంధం! తప్పిపోతుంది. ముందు డబ్బు సిద్ధం చేసుకోండి!" అంది భార్య. ఆ హెచ్చరిక విన్నాక ఆయనలో వేడిపుట్టింది. భయం కూడా వేసింది. చేతిలో పైసా లేదు. తను చేసే స్కూలుమాస్టరు ఉద్యోగానికి సంసారం నడపడానికే ఇబ్బందిగా ఉంటే ఇక వెనకేసేదేముంది?

పిత్రార్జితం కొంచెం పొలముంది. దాన్లో రెండెకరాలు కట్నంగా ఇస్తాడు. కానీ చేతిఖర్చుకి డబ్బుండాలి కదా! అందుకే పి.ఎఫ్. లోను తీసుకోవాలనుకుంటున్నాడు. అప్పటినుంచి మొదలైనాయి ఆయన కష్టాలు.

స్కూలు నుండి పి.ఎఫ్ కాగితాలు పైకి వెళ్లాయి. కింద తేలిగ్గా పనయినా, పై ఆఫీసులో క్లర్కు కాగితం చూడకుండా రేపుమాపు అని తిప్పుతున్నాడు.

కారణం తెలీదు.

ఒకటిరెండు సార్లు తిరిగాక ఆయన అవస్థ గమనిస్తున్న పక్కసీటు వ్యక్తి -

"మాస్టారూ! రండి! అలా వెళ్లి ఒక కప్పు టీ తాగొద్దాం..." అంటూ కాంటీన్‌కు తీసికెళ్లాడు.

"ఆఁ.... ఇప్పుడు చెప్పండి....మీ బాధేమిటో?" టీ చప్పరిస్తూ అడిగాడతను.

"పిల్ల పెళ్లి కుదిరేటట్లుంది! డబ్బు కావాలి!"

"ఎంతకు పెట్టారు లోన్?"

"యాభైవేలు!"

"ఆహాఁ. అయితే మీరు కనీసం అయిదువందలివ్వాలి!" అన్నాడతను.

రంగనాథం ఆశ్చర్యపోతూ "అయిదువందలా? ఎందుకూ?" అనడిగాడు.

"ఆ క్లర్కుకు... ఆ పని చేసినందుకు....అది అతని రేటు!"

"అంటే లంచమా?"





## నాకూ పాడాలని వుంది!

**ఇలా** అన్నదింకెవరో కాదు, ఆలిండియా స్టార్ మాధురీదీక్షిత్! నఖశిఖపర్యంతమూ అందాలొలికే మాధురితో మినీ ఇంటర్వ్యూ ఇది.

**నీ శరీరంలో నీకు చాలా నచ్చే భాగం ఏది?**

నా కళ్లు.

**నీ స్కూల్ డేస్ గురించి చెప్పు.**

అబ్బో! అప్పట్లో నేను చాలా అల్లరిపిల్లను. మా స్కూల్‌లోని నన్స్‌ను చూసి నేను కూడా నన్ అయిపోదామనుకున్నాను కానీ, నటినయ్యాను మరి!

**మీ కుటుంబ వివరాలేంటి?**

ముగ్గురక్కచెల్లెళ్లం మేము. నేను ఆఖరిదాన్ని. భారతి, రూప, మాధురి. మాకో అన్నయ్య-అజిత్. వాళ్లంతా అమెరికాలో స్థిరపడ్డారు.

**తీరిక దొరికితే ఏం చేస్తావు?**

నేను చాలా బాగా పాడతాను తెలుసా? మా అమ్మగారు క్లాసికల్ మ్యూజిక్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్. ఆవిడ పాడటం వినీవినీ, బాగా పాడటం నాకలవాటయింది. నాక్కూడా అవకాశం వస్తే బావుంటుంది.

ఏ డైరెక్టరో మాధురికి అవకాశమిస్తే రంగానికి మరో కొత్తగాయని పరిచయమవుతుందిగా!

---

"అదే అనుకోండి!"

రంగనాథానికి కోపం వచ్చింది. "అది నా డబ్బు... నా కష్టార్జితం. నా డబ్బు నేను తీసుకోడానికి కూడా లంచమా? ఇదెక్కడి న్యాయం?" అన్నాడు.

"అన్యాయం కాదు మాస్టారూ, ఇది ఈ కాలం న్యాయం. మీరు ఎంత త్వరగా ఆ డబ్బు తెచ్చి అతని చేతిలో పెడితే ఆ పని నిముషాల్లో అయిపోతుంది. ఆ తర్వాత మీ ఇష్టం!" తాపీగా సిగరెట్ పొగపీలుస్తూ చెప్పాడతను.

రంగనాథానికి మంటెక్కి పోయింది.

"నేను ముప్పై ఏళ్లుగా స్కూలు మాస్టరు ఉద్యోగం చేస్తున్నా. పిల్లలకు నీతులూ...ధర్మాలూ బోధిస్తూ ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతతో కూడిన ఉద్యోగం. పిల్లలకు ఆదర్శాలు బోధిస్తున్న నేను, వారికి ఆదర్శంగా వుండాల్సింది పోయి నేనే చెడుమార్గంలోకి వెళ్లనా? అవినీతి పనులు చేయడం నా అభిమతానికి వ్యతిరేకం. నేను లంచం ఇవ్వను" అంటూ వెళ్లిపోయాడు.

"పేదవాడి కోపం పెదవికి చేటన్నట్లు" రంగనాథం కోపం అతనికే నష్టం కలిగించింది. పి.ఎఫ్. లోను రాలేదు.

"వచ్చే ఆదివారమే పెళ్లివారు వస్తారు" పేరయ్య హెచ్చరించి వెళ్లాడు.

"ఏమండోయ్! విన్నారా? మళ్లీ ఆఫీసుకెళ్లి ప్రయత్నించండి" అంటూ భార్యా పోరు పెట్టింది.

చేసేదిలేక సెలవు పెట్టి మళ్లీ ఆఫీసుకు బయలుదేరాడు.

"బాబూ! నా అప్లికేషన్ ...." వినయంగా అడిగాడు రంగనాథం. తన సర్వీసంత వయసుకూడా లేని ఆ కుర్రాడిముందు చేతులు కట్టుకుని భయం భయంగా నిలబడాల్సి వచ్చినందుకు ఎంతో కించపడ్డాడు.

ఆ క్లర్కు రంగనాథం వేపు చిరాగ్గా చూసి- "ఇక్కడ మేం ఖాళీగా కూర్చోలేదు కదా! ఈ పెండింగ్ వర్కు. అయ్యాక చూస్తా" అన్నాడు పక్కనే గుట్టగా వున్న ఫైల్లు చూపిస్తూ.

వాటిని చూశాక ఆ పెండింగ్ వర్కు ఇప్పట్లో అవదనీ, తన కాగితం ఇక అతను చూడటం జరగదని రంగనాథానికి అర్థమైంది.

పక్కసీటు వైపు చూశాడు. 'డబ్బివ్వమన్నట్లు' రంగనాథానికి సైగ చేస్తున్నాడు. రంగనాథానికి మండిపోయింది. ఇదంతాపై ఆఫీసరుకు చెప్పాలని పించింది. కాని ఆయన మాత్రం ఏం చేస్తాడు? ఈ కుర్రాడి చేత పని చేయించగలడా? లంచం అడుగుతున్నాడని చెప్పినా దానికి సాక్ష్యం ఏదీ? అంతా రహస్యంగా జరిగే వ్యవహారం కదా! పై ఆఫీసరుకు చెప్తే ఈ క్లర్కుకి మరింత కోపం రావచ్చు. అప్పుడసలు తన పని ఎప్పటికీ జరగదు. అవినీతి మయమైన ఈ వ్యవస్థకి తనలాంటి బడుగు స్కూలు మాస్టారు ఎదురొడ్డి నిలవగలడా? అయినా ఇంత చిన్న వయసులోనే ఈ కుర్రాడికి ఈ కక్కుర్తి ఏమిటి? ఇతని తల్లిదండ్రులు ఎవరు? వారి సంస్కారమెంత? ఇతనికి చదువుచెప్పిన పంతుళ్లెవరు? వాళ్లెవరూ ఈతనికి ఒక్క నీతివాక్యమైనా చెప్పలేకపోయారా? నేనయితేనా?......"

"ఇక మీరు వెళ్లవచ్చు.." ఎంతకీ కదలకుండా నిల్చున్న రంగనాథాన్ని చూస్తూ అన్నాడా క్లర్కు.

ఆమాటతో రంగనాథం ఆలోచన్లనుంచి బయటపడి ఇంటిదారి పట్టాడు.

మర్నాడు స్కూల్లో శర్మమాస్టారికీ విషయంచెప్తే ఆయన పెద్దగా నవ్వాడు.

"నీకు బొత్తిగా లోకజ్ఞానం లేదయ్యా! ఈ కాలంలో పనులు కావాలంటే ఇది సర్వసాధారణం. నువ్వు ఆఫీసరుకు రిపోర్టు చేసినా లాభం వుండదు. అతనికీ దీన్లో వాటా వుంటుంది. అంతా తోడు దొంగలు. నామాట విని అయిదువందలిచ్చెయ్! హాయిగా యాభై వేలు తెచ్చుకో! నేనెన్నోసార్లు అలా తెచ్చుకున్నాను" అంటూ హితవు చెప్పాడు.

రంగనాథం మనసులో గింజుకున్నాడు. అయిదొందలంటే మాటలా? నేనివ్వను. నా కష్టార్జితాన్ని నేను తీసుకోడానికి లంచమా? ఈ దారుణాన్ని నేను సహించను. నా కాగితం సంతకం పెట్టడం గుమాస్తా బాధ్యత! ప్రభుత్వం అతనికి జీతం ఇస్తోంది. తన కర్తవ్యం తాను చేయాలి. చూస్తాను. ఆ కుర్రాడెందుకు చేయడో! అనుకున్నాడు కోపంగా .

"ఏవండీ! మీరిలాగే కూర్చుంటే ....బంగారంలాంటి సంబంధం తప్పిపో తుంది. వాడి మొహాన అయిదొందలూ కొట్టి డబ్బు తెచ్చుకోరాదుటండీ!" భార్య సలహా ఇచ్చింది.

"అవున్నాన్నా! లంచం లేనిదే ఈ రోజుల్లో ఏ పనీ కావడంలేదు. లంచం అడక్కపోతే ఆశ్చర్యపడాలి. ఆ కుర్రాడెవరో అదృష్టవంతుడు. మంచి ఉద్యోగం దొరికింది. బతకనేర్చినవాడు కాబట్టి చక్కగా రెండుచేతులా ఆర్జిస్తున్నాడు." రంగనాథం కొడుకు అసూయపడ్డాడు.

"ఛీఛీ .... అదీ ఒక అదృష్టమేనా? ఎంతమంది తిట్టుకుంటున్నరో! మన వృత్తిధర్మాన్ని మనం చక్కగా నిర్వర్తించాలి గానీ....ఇంతలా దోచుకోవ డమా? ఒరేయ్ నీ డిగ్రీ అయ్యి ఒకవేళ నీకిలాంటి ఉద్యోగం దొరికినా లంచం పుచ్చుకుంటే ఒప్పుకోను......" ఆవేశంగా అన్నాడు.

"రెండు చేతులా ఆర్జిస్తున్నాడని సంతోషించాలి కానీ...అందరూ మీలా

అడుక్కుతినాలని కోరుకోకూడదు. వెళ్లి ఆ కుర్రాడికి డబ్బిచ్చి మీ డబ్బు తెచ్చుకోండి. నీతులూ... ధర్మాలూ అంటూ కూర్చుంటే పిల్లపెళ్లి కాదు" అంటూ గొడవపెట్టింది ఆయన ఇల్లాలు.

ఇట్లా ఇంట్లో ఒత్తిడి ఎక్కువై చివరికి లంచం ఇవ్వక తప్పలేదాయనకు. మనసులో ఏడ్చుకుంటూ డబ్బు తీసుకెళ్లాడు.

పక్క సీటతన్ని బయటికి పిలిచి - "డబ్బు తెచ్చాను" అన్నాడు.

"అమ్మయ్య! ఇప్పటికి మీలో మార్పు వచ్చింది. అతడిని పిలుస్తాను. డబ్బు యిద్దురుగానీ....."అంటూ "కుమార్! ఒక్కసారి ఇలారా" అని పిలుచుకు వచ్చాడు.

"అలా కాంటీన్‌కు వెడదాం"

ముగ్గురూ కాంటీన్‌కు నడిచారు.

వాళ్లిద్దరూ టిఫిన్ తిని టీ తాగారు. రంగనాథం గ్లాసుడు మంచినీళ్లు తాగాడు. అయినా వాళ్ల బిల్లు కూడా రంగనాథమే చెల్లించాల్సి వచ్చింది.

"బాబూ! ఏదో నేనివ్వగలిగింది ఇస్తున్నా" అంటూ అయిదొందలు అతని చేతిలో పెట్టాడు.

"ఛఛ ఇవన్నీ నా కిష్టం వుండదండీ! నేను తీసుకోను" అన్నాడు కుమార్.

"కుమార్ అలా అనకు.. తీసుకోకపోతే మాస్టారు బాధపడతారు, అవునా మాస్టారూ!"

"ఊఁ..." అన్నాడు రంగనాథం అస్పష్టంగా.

"సరే! మీరు చెప్పాక కాదనేదేముందీ....మీ సంతోషం కోసం తీసుకుంటున్నా..."అంటూ జేబులో పెట్టుకున్నాడు.

"నా కాగితం....."

"ఇక మీ పనయిపోయినట్లే మాస్టారూ" అంటూ కుమార్ నవ్వాడు.

ఆ నవ్వు...'చూశావా! నేనే గెలిచాను.' అంటూ హేళన చేస్తున్నట్లుగా అన్పించింది.

లేచి నెమ్మదిగా బయటకొచ్చాడు.

"ఇదుగోరా నీ వాటా వంద ..." కుమార్ పక్కసీటతనితో అంటున్న మాటలు రంగనాథం చెవిని పడ్డాయి. అసహ్యించుకున్నాడు.

"లంచంలో వాటాలు! అంతా తోడుదొంగలు! వ్యవస్థ ఎంత పాడయిపోయిందీ?" బాధపడుతూ ఇంటికొచ్చాడు.

మరో రెండురోజులకు అతని లోన్ శాంక్షనై వచ్చింది. హుఁ. అంతా లంచం మహత్యం అనుకున్నాడు.

ఆదివారం పెళ్లివారిని తీసుకొచ్చాడు పేరయ్యగారు. టాక్సీ దిగి లోపలికి వస్తున్న పెళ్లికొడుకుని చూసి ఆశ్చర్యపడ్డాడు రంగనాథం.

అతడే కుమార్ ... తన లోన్ కోసం లంచం అడిగినవాడే ఈ పెళ్లికొడుకు.

"మాస్టారూ! వీరే పెళ్లికొడుకు కుమార్. " కుమార్‌ని పరిచయం చేశారు పేరయ్యగారు.

అతడుకూడా రంగనాథాన్ని చూసి క్షణకాలం తడబడ్డాడు.

పెళ్లిచూపులు యధావిధిగా జరిగాయి. పెళ్లివారు వెళ్లిపోయారు.

"ఏవండోయ్! ఇది విన్నారా? అబ్బాయికి పై రాబడి బాగా వుండే ఉద్యోగమంట. మనమ్మాయి హాయిగా బతుకుతుంది" అంది భార్య సంతోషంగా.

రంగనాథం మాట్లాడలేదు.

అల్లుడు లంచగొండి అని దుఃఖించాలో, బతకనేర్చినవాడని సంతోషించాలో అర్థం కాని అయోమయంలో వుండిపోయాడాయన! ■


ఈ రహస్యం మీ వారికి చెప్పవద్దు



వంటచేయాలంటే వంటింట్లో గంటలు గంటలు గడపటం, అన్ని మసాలాలు నూరుకోవడం, ఉల్లిపాయలు తరుక్కోవడం, అమ్మో.. ఎంతపనో.. కానీ మీ శ్రీవారు కోరిన వెంటనే కేవలం 15 ని॥లలో తన కిష్టమైన చికెన్ కర్రీ చేసి వడ్డించారనుకోండి ! ఆ రోజు మీ కోరికలన్నింటికి ఆయన ఓకే చెప్పేస్తారు. కేవలం 15 ని॥లలో రుచికరమైన వంటలు చేయడం సాధ్యమేనా అని అనుకోకండి, అది సాధ్యమే ! ఎందుకంటే క్రేన్ వారు సమర్పించే ఈ రుచుల రహస్యం 'వనితాస్ ఇన్‌స్టంట్ కర్రీ మసాలా'. నాలుగుదశాబ్దాల నుండి క్రేన్ వక్కపొడి, రెండు దశాబ్దాల నుండి దుర్గానెయ్యి అందిస్తున్న క్రేన్ గ్రూప్ వారి అద్భుత సృష్టి ఇది. ఇందులో రిఫైన్డ్ ఆయిల్ మరియు ఉల్లిపాయలు కలిపి ఉండడం వల్ల నూనె వాడనవసరంలేదు ఉల్లిపాయలు ముట్టనవసరంలేదు.




A quality product from the house of
CRANE®



పద్దెనిమిది ప్రకృతి సిద్ధమైన సుగంధ ద్రవ్యాలతో తయారైన ఈ వనితాస్ ఇన్‌స్టంట్ కర్రీ మసాలా ఇంట్లో ఉంటే చాలు. ఇక మీరు వేరే ఏ మసాల వాడనవసరం లేదు. జస్ట్ ప్యాకెట్ ఓపెన్ చేయండి. కోసిన చికెన్, మటన్, ప్రాన్స్, విజిటబుల్స్‌కి వనితాస్ ఇన్‌స్టంట్ కర్రీ మసాలా కలపండి. నీళ్ళుపోయండి. స్టౌ మీద ఉంచండి. 15 ని॥ లలో ఘుమఘుమలాడే రుచికరమైన కర్రీ తయార్. వంటింటిలో గడపాల్సిన సమయాన్ని చక్కగా మీ వారికి కబుర్లు చెప్పకుంటూ గడపవచ్చు, కోరిన వంటలన్నీ చేస్తూనే..
ఈరహస్యం మీ వారితో చెప్పవద్దు సుమా !
★ 50 గ్రా॥ల మసాల ప్యాకెట్ 1/4 కేజి చికెన్, మటన్, ప్రాన్స్‌కి లేదా 1/2 కేజి కూరగాయలకి ★ 75 గ్రా॥ ల మసాల ప్యాకెట్ 1/2 కేజి చికెన్, మటన్, ప్రాన్స్‌కి లేదా 1 కేజి కూరగాయలు వండటానికి సరిపోతుంది.

సమయం ఆదా ....! నోరూరించే రుచులతో మజా... !

EYE ADS